# డూప్లికేట్ ఎస్ఎస్సీ సర్టిఫికెట్ పొందడం ఇలా...



BOARD OF SECONDARY EDUCATION
ANDHRA PRADESH

SECONDARY SCHOOL CERTIFICATE

DD 384552 REGULAR

CERTIFIED THAT ... Roll No 0678112

belongs to ...

has appeared and PASSED at the SSC EXAMINATION held in MARCH ... in FIRST

Division with ENGLISH as the medium of instruction.

| DATE OF BIRTH OF THE CANDIDATE | | DAY | MONTH | YEAR |
|---|---|---|---|---|
| | | THREE ZERO | DECEMBER | ONE NINE EIGHT NINE |

THE CANDIDATE SECURED THE FOLLOWING PERCENTAGE OF MARKS

| SUBJECT | | Marks Secured (in figures) | Marks Secured (in words) |
|---|---|---|---|
| FIRST LANGUAGE | TELUGU | 77 | SEVEN SEVEN |
| THIRD LANGUAGE | ENGLISH | 74 | SEVEN FOUR |
| MATHEMATICS | | 81 | EIGHT ONE |
| GENERAL SCIENCE | | 80 | EIGHT ZERO |
| SOCIAL STUDIES | | 84 | EIGHT FOUR |
| TOTAL | | 396 | THREE NINE SIX |
| SECOND LANGUAGE | HINDI | 87 | EIGHT SEVEN |
| GRAND TOTAL | | 483 | FOUR EIGHT THREE |

Life Skills Education : GRADE SECURED :

Marks of Identification : A black mole in the chest.

ఒంగోలు : సెకండరీ స్కూల్ సర్టిఫికెట్ పోతే దాన్ని పొందడం తెలియక చాలామంది ఇక్కట్లు పడుతుంటారు. అయితే దానికి కూడా ప్రభుత్వం ఒక విధానాన్ని సూచించింది. ఆ విధానాన్ని అనుసరిస్తే సర్టిఫికెట్‌ను పొందేందుకు అవకాశం ఉంటుంది.

**ఇవి తప్పనిసరి:**

అభ్యర్థి తన పూర్తిపేరు(పెద్ద అక్షరాలతో), తండ్రిపేరు, అభ్యర్థి చిరునామా, పుట్టిన తేదీ, స్వస్థలం, పదో తరగతి చదివిన స్కూలు, ఒరిజినల్ ఎస్ఎస్సి సీరియల్ నెంబర్, రోల్ నంబర్, ఏ సంవత్సరం ఏ నెలలో పదో తరగతి పరీక్షలు పాసయ్యారు తదితర వివరాలు ఎస్ఎస్సీ బోర్డుకు తెలియజేయాలి. దాంతోపాటు సర్టిఫికెట్ ఎలాపోయింది, దానికి సంబంధించి పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు, వారు ఇచ్చిన నాట్‌ట్రేస్డ్ సర్టిఫికెట్, జూనియర్ సివిల్‌జడ్జి లేదా నోటరీ ధృవీకరించిన రూ.50 స్టాంపు పత్రం, ఎస్‌బిఐలో చెల్లించిన రూ.250 చలానా, ఎస్ఎస్సీ మార్కుల లిస్టు నకలు జతచేయాల్సి ఉంటుంది. ఇంకా పుట్టుమచ్చల వివరాలు(ఎస్ఎస్సీ సర్టిఫికెట్‌లో నమోదు చేసినవి), అభ్యర్థి సెల్ఫ్ డిక్లరేషన్, అభ్యర్థిని ధ్రువీకరిస్తూ సంబంధిత పాఠశాల హెడ్మాస్టర్ జారీచేసిన ధృవపత్రం(అభ్యర్థి ఫొటోతప్పనిసరి), హెడ్మాస్టర్ కవరింగ్ లెటర్‌ను జతచేయాల్సి ఉంటుంది. వీటిని బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ కార్యాలయానికి పంపడం ద్వారా కొత్త సర్టిఫికెట్ పొందవచ్చు. ఈ క్రమంలో పాత మార్కుల లిస్టును బోర్డు రద్దుచేస్తుంది.

## చలానా వివరాలు ఇలా

- మేజర్ హెడ్ – 0202 ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ ,ఆర్ట్స్ అండ్ కల్చర్
- సబ్ మేజర్ హెడ్ – 01–జనరల్ ఎడ్యుకేషన్
- మైనర్ హెడ్– 102– సెకండరీ ఎడ్యుకేషన్
- గ్రూప్ సబ్‌హెడ్– -----

సబ్‌హెడ్: 006– డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్

**డీటెయిల్డ్ హెడ్:** 800– యూజర్ ఛార్జెస్

**సబ్‌డీటెయిల్డ్ హెడ్:** 000

**డీడీఓ కోడ్:** 27000303001